# ముందుకు కదలని ఇందిరమ్మ!

**"రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో మొదలైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జిల్లాలో నత్తనడకన నడవడంతోపాటు అవినీతి ఊబిలో కూరుకుపోయింది. ఇప్పటికే ఈ పథకంలో కోట్లాది రూపాయల స్వాహాలు బయటపడ్డా చర్యలు లేవు."**

రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారం చేపట్టిన తర్వాత సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేసింది. రాష్ట్ర బడ్జెట్‌లో అత్యధిక శాతం నిధులు వీటికి కేటాయించింది. పేద, బడుగు, బలహీనవర్గాల వారికి ఇందిరమ్మ గృహాలు, గ్రామీణ ప్రాంతాలలో కూలీలకు వంద రోజులు పనికల్పించాలన్న లక్ష్యంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, జలయజ్ఞం పేరుతో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యతనిచ్చింది రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వం శ్రీకారం చుట్టిన ఈ మూడు పథకాలకు అడుగడుగున తూట్లు పడుతున్నాయి.

రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా ప్రకటించింది ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం. గతంలో గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు పక్కాగృహాలు నిర్మించుకోవాలంటే స్థానిక ఎమ్మెల్యే లేక జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాలు సమర్పించుకోవాల్సిన పరిస్థితి వుండేది. ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం ద్వారా గతంలో వున్న పరిస్థితులకు భిన్నంగా గ్రామ సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసే విధానానికి శ్రీకారం చుట్టింది ప్రభుత్వం. ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వీటి అమలుకు ఎన్ని కఠిన నిబంధనలు విధించినా అక్రమార్కులు ఏదో ఒక లొసుగు చూసుకొని అవినీతికి పాల్పడుతూనే వున్నారు.

## ఆది నుంచి అక్రమాలే?

ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం అమలుచేసే ఉన్నతాధికారులు క్రింది స్థాయి సిబ్బంది పనితీరుపై నిత్యం పర్యవేక్షణ, తనిఖీలు చేయకపోవడం కారణంగా లక్షలాది రూపాయల ప్రజాధనం అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లిపోతుంది. గత మూడు సంవత్సరాల నుంచి ఇందిరమ్మ గృహాలపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నా అధికారుల్లో మాత్రం చీమకుట్టినంత చలనం కూడా కానరావడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలు తమ ఇళ్లను కూలగొట్టి పక్కా గృహ నిర్మాణం చేపట్టారు. అయితే గృహనిర్మాణ సంస్థకు చెందిన అధికారులు తగిన విధంగా సహాయ సహకారాలు అందించకపోవడంతో అధికారులను, పాలకులను మొండి గోడలు వెక్కిరిస్తూ దర్శనమిస్తున్నాయి.

అధికారులు మంజూరు చేసిన పక్కా గృహాలలో ఇప్పటికీ పనులు ప్రారంభించని గృహాలు లెక్కలేనన్ని వున్నాయంటే ఆశ్చర్యపోక తప్పదు. 2006-07 సంవత్సరంలో తొలి విడతగా 88,793 పక్కా గృహాలు ఇందిరమ్మ పథకం క్రింద మంజూరు చేయడం జరిగింది. వీటిలో గ్రామీణ ప్రాంతాలలో 77,871 గృహాలు పట్టణ పరిధిలో 10,922 గృహాలు మంజూరు చేశారు. వీటిలో కేవలం 43,266 గృహాలు పూర్తి చేశారు. ఇంకా 19,548 గృహాలకు సంబంధించిన నిర్మాణ పనులు నేటికీ ప్రారంభం కాలేదంటే సంబంధిత శాఖ అధికారులు ఎంత చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.

2007-08 సంవత్సరంలో రెండో విడతలో లక్షా ఐదువేల 303 పక్కాగృహాలు మంజూరయ్యాయి. వీటిలో 20,992 గృహాలు పూర్తికాగా 27,940 గృహాలు వివిధ దశలలో వున్నాయి. ఇంకా నేటికీ పనులు ప్రారంభించని గృహాలు 56,371 వున్నాయి. తొలి, రెండవ విడతలకు సంబంధించి 74,693 పక్కా గృహాల నిర్మాణ పనులు ప్రారంభించకుండానే మూడవ విడత క్రింద మరో 94,215 పక్కాగృహాలు మంజూరు చేసి వున్నారు. తొలి విడతలో పక్కాగృహాల నిర్మాణం ఏ కారణం చేత చేపట్టలేక పోయారన్న విషయంపై పరిశీలన చేసి రెండవ విడతలో అటువంటి లోపాలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించారు.

## బ్యాంకర్లు చేతులెత్తేశారు!

ప్రభుత్వం ఒక్క పక్కాగృహానికి 25వేలు అందిస్తుంది. దీనికి అదనంగా మరుగుదొడ్డి నిర్మించుకొంటే 3,050 రూపాయలు, ఉపాధిహామీ పథకం ద్వారా పునాదుల నిర్మాణం తర్వాత 3,250 రూపాయలు అందజేసే విధంగా ఉత్తర్వులు వున్నాయి. ఈ నిధులు కాకుండా స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా వున్న మహిళలకు బ్యాంకుల ద్వారా మరో 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించింది. పట్టణ ప్రాంతాలలో లబ్ధిదారులకు ఒక్కో గృహ నిర్మాణానికి 40వేలు, పొదుపు గ్రూపు సభ్యులకు బ్యాంకుల ద్వారా మరో 20వేల రూపాయలు అందించే విధంగా ఈ పథకాన్ని రూపొందించడం జరిగింది. అయితే బ్యాంకుల ద్వారా కొద్ది మంది మహిళలకు మాత్రం 20వేల రూపాయలు రుణం అందగా మిగిలిన వారికి రుణం ఇవ్వలేమంటూ చేతులెత్తేశారు బ్యాంకు అధికారులు.

గృహనిర్మాణ శాఖ, ఇందిర క్రాంతి పథం అధికారులు బ్యాంకు అధికారులతో మాట్లాడి రుణం మంజూరు చేసే విధంగా కృషి చేస్తామని అనేక సమావేశాలలో ప్రకటించారు. 20వేల రూపాయలు రుణం అందుతుందని ఎంతో ఆశతో ఎదురుచూసిన లబ్ధిదారులకు చివరకు నిరాశే మిగిలింది. సంవత్సరాలు గడుస్తున్నా బ్యాంకుల నుంచి రుణం అందక, గృహ నిర్మాణం పూర్తికాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరో ప్రక్క గృహనిర్మాణ శాఖ సిబ్బంది అవినీతి అక్రమాల కారణంగా త్వరితగతిన నిర్మాణాలకు సంబంధించి బిల్లులు మంజూరుకాక లబ్ధిదారులు అప్పుల పాలవుతున్నారు.

## కోట్లరూపాయల స్వాహా

ఒక గ్రామంలో ఎంతో కష్టపడి నిర్మించుకొన్న గృహానికి బిల్లులు రాక ఇబ్బంది పడుతుంటే మరో గ్రామంలో గృహనిర్మాణాలు పూర్తికాకుండానే లబ్ధిదారులకు తెలియకుండానే సిబ్బంది బిల్లులు మంజూరు చేయడం, మంజూరు చేసిన నగదును సంఘ బంధాల ఖాతాలో జమ చేసి స్వాహా చేయడం వంటి సంఘటనలు ఇటీవల కాలంలో మరింత ఊపందుకొన్నాయి. గత సంవత్సరం నెల్లూరు నగరం, రూరల్ మండలంలో దాదాపు కోటి రూపాయల కుంభకోణం బయటపడింది. ఈ కుంభకోణంతో సంబంధం వున్న గృహ నిర్మాణ శాఖ ఎఇ, డిఇలపై కేసులు నమోదు చేసి అరెస్టు చేసిన విషయం అందరికీ గుర్తుండే వుంటుంది.

తొరవ 14వ పేజీలో



విడవలూరు మండలం ముదివర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పథకంలో భాగంగా తొలివిడత మంజూరైన గృహ నిర్మాణాలు ఇంకా పూర్తికాని దృశ్యాలు.

### శ్లాబ్ వేయకుండానే బిల్లులు ఇచ్చారు!

మా కాలనీలో 21 గృహాలు ఇందిరమ్మ పథకం కింద మంజూరు చేశారు. పునాదుల దగ్గర నుంచి రూఫ్ లెవల్ వరకు గ్రామంలోని కొండూరు వెంకటసుబ్బారెడ్డి నిర్మాణం చేపట్టారు.



కాలనీలోని ఒక్కరికి కూడా ఇప్పటి వరకు ఒక్క రూపాయి ఇచ్చిన దిక్కు లేదు. ఇళ్ల శ్లాబ్ వేయకుండానే అధికారులు బిల్లులు ఎలా మంజూరు చేశారో అర్థం కావడం లేదు.

**వి.పద్మమ్మ, ముదివర్తి.**

### ప్రక్క కాలనీకి తీసుకెళ్లి ఫోటోలు తీయించారు!

మా కాలనీలోని గృహాలకు శ్లాబ్ వేయకుండానే బిల్లులు మంజూరు చేసుకొనేందుకు ప్రక్కనే వున్న మరో కాలనీకి తీసుకెళ్లి మమ్మల్ని ఫోటోలు తీయించాడు వర్క్ ఇన్స్‌పెక్టర్. కావలి



గృహనిర్మాణ శాఖ డిఇ వచ్చి తనిఖీ చేసే వరకు బిల్లులు మంజూరు చేసిన విషయం మాకు తెలియనీయకుండా చేశారు. అక్షరజ్ఞానం లేని మమ్మల్ని ఇలా మోసం చేయడం బాధాకరం.

**పుల్లమ్మ, ముదివర్తి.**

### స్వంత డబ్బుతో నిర్మించుకున్నాం!

ఇందిరమ్మ పథకం క్రింద మంజూరైన గృహాన్ని స్వంత డబ్బులు ఖర్చు చేసి పూర్తి చేసుకొన్నాను. ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొంటే బిల్లులు ఇస్తామని అధికారులు చెప్పారు. అధికా



రుల మాటలు నమ్మి ఇల్లు నిర్మించుకొంటే బిల్లులు మంజూరు చేయకుండా కార్యాలయం చుట్టూ త్రిప్పుకుంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి బిల్లులు మంజూరు చేయాలి.

**కొండా సుబ్బయ్య, వేగూరు.**

# పొగాకు సాగుపై మక్కువ!

కొండాపురం మండలంలో పొగాకు గత ఏడాది కంటే విస్తారంగా సాగవుతున్నది. గత సంవత్సరం పొగాకు అధికలాభాలు ఇవ్వడంతో రైతులు విస్తారంగా సాగుచేస్తున్నారు. పెట్టుబడులు ఎక్కువైనా మార్కెట్లో మంచి గిట్టుబాటు ధర వుండడంతో రైతులు ఈ

## తీరుమార్చుకొన్న కొండాపురం రైతు

బాటపట్టారు. మండలంలోని అగ్రహారం, కొమ్మి, సత్యవోలు, పార్లపల్లి, రేణుమాల, నేకునాంపేట, కొండాపురం, సాయిపేట, మర్రిగుంట, తూర్పు ఎర్రబల్లి, జంగాలపల్లి, ఆదిమూర్తిపురం, చింతలదేవి, ఇస్కదామెర్ల గ్రామాలలో పొగాకు అధికంగా సాగవుతున్నది. జి-11, సిరి రకాలను ఎక్కువగా సాగుచేస్తున్నారు. సెప్టెంబర్ నెలలో కురిసిన వర్షాలకు పంట కొంత దెబ్బతిన్నా రైతులకు మేలు కల్గిందనే చెప్పాలి. వర్షాల కారణంగా తెగుళ్లు, వ్యాధులు పొగాకు

తొరవ 14వ పేజీలో



నెల్లూరు ఇందిరాభవన్‌లో జరిగిన కాంగ్రెస్ ఎస్సీసెల్ విస్తృత సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు బాలసుధాకర్. వేదికపై ఆ విభాగం రాష్ట్ర ఛైర్మన్ ఎ.కృష్ణ, డిసిసి అధ్యక్షుడు ఎల్లసిరి గోపాలరెడ్డి, చెంచలబాబు, రఘు వున్నారు.

# బుచ్చి రాజకీయం గరం గరం!

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో రాజకీయ సమీకరణలు, ఎత్తులకు పైఎత్తులు జరుగుతున్నాయి. ఎవరికి వారు తమకే టికెట్ అన్న ధీమాతో దావక్రింద నీరులా ప్రచారం సాగిస్తున్నారు. నియోజకవర్గ పునర్విభజన

## ఎత్తుకు పైఎత్తుల్లో కాంగ్రెస్, తెలుగుదేశం!

ఫలితంగా పలు మండలాలు క్రొత్తగా వివిధ నియోజకవర్గాలలో కలిశాయి. అల్లూరు నియోజకవర్గంలో వున్న బుచ్చిరెడ్డిపాళెం, కోవూరు నియోజకవర్గంలో కలవడంతో ఇప్పుడు ఈ ప్రాంతంలో రాజకీయాలలో అయోమయం నెలకొనింది. కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి, వర్గ విభేదాలు భగ్గుమంటున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులరెడ్డి ఒక వర్గాన్ని దగ్గరకు తీస్తున్నాడనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు అసమ్మతినేత వేమి

తొరవ 14వ పేజీలో

# కష్టాల్లో దుత్తలూరు పాల డైరీ!

మెట్టప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలోని దుత్తలూరులో పాల ఉత్పత్తిదారుల కోసం ఏర్పాటు చేసిన విజయ డైరీ నేడు మూతపడే పరిస్థితికి చేరుకొన్నది. సిబ్బంది నిర్లక్ష్యం, ప్రైవేట్ డైరీల ప్రోత్సాహం విజయడైరీకి ఎదురు దెబ్బ తగులుతున్నది. 1995లో ప్రారంభించిన ఈ డైరీ ప్రారంభంలో ఉదయం, సాయంత్రం వేళల్లో 28 వేల లీటర్ల పాలు సేకరిస్తుండగా, నేడు కేవలం ఐదు వేల లీటర్ల పాలను మాత్రమే సేకరిస్తుండడం దీని పరిస్థితిని చెప్పకనే చెప్తున్నది. గతంలో కడప,

## పట్టించుకోని ప్రభుత్వం

ప్రకాశం జిల్లాలతోపాటు నెల్లూరుజిల్లాలోని అన్ని గ్రామాలకు పాలరూట్లు ఏర్పాటుచేసి పాలు సేకరించేవారు. నేడు దుత్తలూరుకు 50 కిలోమీటర్ల లోపు గ్రామాల నుంచి మాత్రమే పాలను సేకరిస్తున్నారు. అదే మహలక్ష్మి, సాయి నందిని, హెరిటేజ్ ప్రైవేట్ డైరీలు రోజుకు 50 వేల లీటర్ల పాలను సేకరిస్తుండడం విశేషం. ప్రైవేట్ డైరీలతో పోటీగా ప్రోత్సాహకాలు ప్రకటించలేకపోవడం, రూట్లపై తిరగాల్సిన సూపర్ వైజర్లు లేకపోవడం, పాలక్యాన్లు లేక, ఉన్నా చిల్లులు పడి వుండడంతో పరిస్థితి రోజు రోజుకు దిగజారి పోతున్నది. రైతులకు విజయడైరీ 10 నుంచి 15 రూపాయలు మాత్రమే లీటర్‌కు చెల్లిస్తుండడం, ప్రైవేట్ డైరీలు 20 నుంచి

తొరవ 14వ పేజీలో



సామాజిక దినోత్సవాన్ని పురస్కరించుకొని నెల్లూరు రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేస్తున్న నటుడు పవన్ కళ్యాణ్ అభిమానులు.



నెల్లూరు టౌన్‌హాల్‌లో జరిగిన ముస్లిం మైనార్టీల సదస్సులో మాట్లాడుతున్న మత పెద్ద అబూబకర్.

# ఎ.ఎస్.పేట రైతులకు కష్టాలు!

చెరువుల్లోని నీరు అడుగంటి పోతుండడంతో ఆయకట్టు పరిధిలోని వరిపైర్లు ఎండిపోతాయేమోనని ఎఎస్‌పేట మండలంలోని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది వర్షాలు బాగా కురవడంతో మండలంలోని కొన్ని చెరువులకు నీరు చేరగా, మరికొన్నింటికి పూర్తిస్థాయిలో నీరు చేరలేదు. అయితే రైతులు మాత్రం మళ్లీ వర్షాలు పడతాయన్న ఆలోచనతో ఆయకట్టు పరిధిలో వరినాట్లు వేశారు. ఈ నేపథ్యంలో కొన్ని చెరువుల క్రింద వరి పూర్తిస్థాయిలో పండగా, మరికొన్ని చెరువుల క్రింద వరిపైరు ఎండిపోతున్నది. వీటిలో చిరమన పెద్ద చెరువును చెప్పుకోవచ్చు. ఈ చెరువు క్రింద 600 ఎకరాల్లో రైతులు వరి నాట్లు వేశారు.

## వెన్నుదశలో ఎండిపోతున్న పైరు!

పైరు పొట్ట, వెన్నుదశలో ఉన్న తరుణంలో చెరువులు అడుగంటడం రైతులను ఆందోళనకు గురిచేస్తున్నది. ఇంకా నెలరోజులు నీరు పంటకు అవసరమైన దశలో నీరు అడుగంటి పోతుండడం కలవర పెడుతున్నది. వరి కోతకు వచ్చే

తొరవ 14వ పేజీలో

# తరచూ నిలచిపోతున్న రైళ్లు!

రైళ్లలో తరచూ తలెత్తుతున్న మరమ్మత్తులు రైళ్ళ పరుగుకు అంతరాయం ఏర్పడుతోంది. బిట్రగుంట పరిధిలో తరచూ ఈ సమస్య ఎదురౌతున్నది. మొన్న రెండు గూడ్సురైళ్లు, కృష్ణాఎక్స్‌ప్రెస్ తదితర రైళ్లలో అండర్‌గేర్ సిస్టంలో ఆకస్మిక మరమ్మత్తులు ఏర్పడ్డాయి. రైల్వే అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణమని ఆరోపణలు వినవస్తున్నాయి. చక్రాల వద్ద వస్తున్న మంటలు, కాలుతున్న వాసన రావడం, రైళ్ళ పరుగులో పెద్ద పెద్ద శబ్దాలు రావడంతో ప్రయాణీకులు ఆందోళన చెందుతున్నారు. ప్రముఖ రైల్వే కార్మిక కేంద్రంగా వెలుగొందిన బిట్రగుంటలో 20 ఏళ్ల క్రిందట షుమారు 250 మందికి పైగా రైలు బోగీలు, వ్యాగన్ల

## తనిఖీ విభాగాన్ని రద్దు చేయడమే కారణం

మరమ్మత్తుల విభాగపు సిబ్బంది వుండేవారు. తర్వాత బాల్ బేరింగ్ సిస్టం రావడంతో అధికారులు రైళ్ళ తనిఖీ విభాగాలను రద్దు చేశారు! దీంతో ఈ సెంటర్‌లో గతంలో వినియోగించిన చెక్ పాయింట్ నామమాత్రమైంది. దీని

తొరవ 14వ పేజీలో



నెల్లూరు భక్తవత్సలనగర్‌లో పోర్ట్ టు పోర్ట్ సొసైటీ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతున్న సర్వేపల్లి శాసనసభ్యుడు ఆదాల ప్రభాకరరెడ్డి. వేదికపై మెట్టా చంద్రశేఖర్‌రెడ్డి, రామిరెడ్డి తదితరులు.

# అధికార పార్టీ నేతలు చెప్పిందే చేస్తారు!




నెల్లూరు నగరంలోని ఆరు పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న ఎస్‌ఐలు నీతి, నిజాయితీ, న్యాయం, ధర్మం చట్టాలను చాప చుట్టేశారు. అధికారపార్టీ నేతలు ఏది చెబితే అది చేస్తూ గబ్బుపట్టిపోతున్నారు. సామాన్యులు ఏదైనా ఫిర్యాదు చేస్తే పోలీస్‌స్టేషన్లలో ఎస్‌ఐలు పెద్దగా

**పరువు పోగొట్టుకొంటున్న నెల్లూరు నగర పోలీసులు**

స్పందించడం లేదు. పాత ఎస్పీలు ఏర్పాటుచేసిన రిసెప్షన్ కేంద్రాలు నామమాత్రమయ్యాయి. ఫిర్యాదు తీసుకోవాలన్నా, విచారణ చేయాలన్నా ఆ ప్రాంతంలో ఎమ్మెల్యే అధికారం అప్పగించిన నేత ఫోన్ చేయాల్సిందే. వన్‌టౌన్, ఫిఫ్త్ టౌన్ ఎస్‌ఐలు మరీ ఘోరంగా పని చేస్తున్నారు. ఫోర్త్‌టౌన్, త్రీటౌన్ ఎస్‌ఐలు కాస్త దుడుకుగా పనిచేస్తూ సామాన్యులను సైతం ఇబ్బందులు పెడుతున్నారు. చిన్నబజారులో జనాన్ని మందలించడంలో భాగంగా త్రీటౌన్ ఎస్‌ఐ నలుగురు వ్యక్తుల చేతులు విరగగొట్టారంటే వీరి దాష్టీకం అర్థం చేసుకోవచ్చు. అధికార పార్టీ నేతలు చెప్పినట్లే పోస్టింగులు వేస్తుండడం వల్ల ఎస్‌ఐలు వారి అడుగులకు మడుగులొత్తక తప్పడం లేదు. ఈ విధానం వల్ల నెల్లూరు నగర పోలీసుల కీర్తి మసకబారుతుంది. ఈ విషయాన్ని పోలీసు వున్నతాధికారులు చక్కదిద్దకపోతే నెల్లూరు పోలీసులు పరువు పోగొట్టుకొంటారు.



సిఆర్‌పి నేత రమేష్‌బాబు మృతదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ మిత్రా, వేములపాటి అజయ్, బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి.

# చంపుతాడనుకొని చంపేశాడు!

ప్రజారాజ్యం పార్టీ జిల్లా కో కన్వీనర్ ఉలవపాటి రమేష్‌బాబు అతి దారుణంగా హత్యకు గురయ్యారు. రమేష్‌బాబు, ఆయన మిత్రుడు జెట్టి సునీల్ కుమార్‌రెడ్డి మధ్యరేగిన వ్యాపారస్పర్ధలే ఈ హత్యకు కారణమని పోలీసుల దర్యాప్తులో వెల్లడయ్యింది. ఈ నెల 21వ తేది రమేష్ తన కుమారుడు నాని(5)తో కలసి బజారుకెళ్లినప్పుడు సునీల్‌కుమార్‌రెడ్డి మంచిగానే కారులో ఎక్కించుకొని కూల్‌డ్రింక్‌లో విషమిచ్చి చంపేసి వెంకటగిరి సమీపంలోని వాగులో పడేసి, నానిని మాత్రం తమిళనాడులోని చెంగల్‌పట్ ప్రాంతంలో వదిలేసి వెళ్లారు. నాని విషయమై తమిళనాడు పోలీసులు నెల్లూరు పోలీసులుతో వాకబు చేయగా ఈ హత్య విషయం బయటపడింది. టెక్కేమిట్టకు చెందిన రమేష్‌బాబు కర్నూల్‌లో ఇంజనీరింగ్ చదివారు. కొన్నాళ్లు రాడికల్స్ స్టూడెంట్స్ యూనియన్‌లో చురుకుగా పని చేశారు. మావోయిస్టు పార్టీ నేతలతో

**ప్రజారాజ్యం పార్టీ కోకన్వీనర్ రమేష హత్య వెనుక వాస్తవం**

ఈయనకు మంచి సంబంధాలుండేవి. ఆ తర్వాత రమేష్‌బాబు కొన్నాళ్లు పౌరహక్కుల సంఘంలో పనిచేశారు. స్వంతంగా బలహీనవర్గాల సమాఖ్య ఏర్పాటుచేసి వారి అభ్యున్నతికి కృషి చేశాడు. నగరంలో జరుగుతున్న కాంట్రాక్ట్ పనుల్లో ఎమ్మెల్యే వివేకానందరెడ్డి ఏకపక్ష వైఖరిపై కోర్టులో కేసు కూడా దాఖలు చేసిన ధైర్యశాలి. పిఆర్పీ నేత మిత్రాతో కూడా మంచి సంబంధాలుండడంతో ఇటీవల ఆ పార్టీలో చేరారు. ట్రంకురోడ్డులో ఫ్లెక్స్ ప్రింటింగ్ వ్యాపారం చేస్తున్న రమేష్‌కు ఆరోగ్యం బాగోలేని సమయంలో సునీల్‌కుమార్ రెడ్డి మోసం చేశాడు. ఈ విషయమై తనను రమేష్ ఏదైనా చేయిస్తాడని భయపడ్డ సునీల్‌కుమార్ ఒక పథకం ప్రకారం అతన్ని మట్టుపెట్టి స్నేహితులను కూడా నమ్మకూడదని లోకానికి చాటిచెప్పాడు.



# నెల్లూరులో నకిలీపట్టాల రాకెట్

**కప్పిపెట్టిన నెల్లూరు పాత తహశీల్దార్!**

నెల్లూరులో ప్రస్తుతం నకిలీ పట్టాల రాకెట్ పెద్దఎత్తున నడుస్తుంది. కొందరు అక్రమార్కులు ఒక ముఠాగా ఏర్పడి ఈ నకిలీ పట్టాల రాకెట్ నడుపుతున్నారు. ప్రభుత్వ స్థలాలు, ప్రైవేట్ స్థలాలు అన్న తేడా లేకుండా ప్రతి స్థలానికి నకిలీ పట్టా సృష్టించి లక్షల రూపాయలు స్వంతం చేసుకొంటున్నారు. నగరంలో స్థలాలకు విపరీతంగా గిరాకీ ఏర్పడిన నేపథ్యంలో చోటా రాజకీయ నేతలు, రెవిన్యూ, రిజిస్ట్రార్ కార్యాలయ ఉద్యోగుల అండదండలతో ఈ రాకెట్ కొనసాగిపోతుంది. పాత తహశీల్దార్ల సంతకాలు చేసిన ఖాళీ పట్టాలతో కొందరు, బోగస్ పట్టాలతో మరికొందరు బ్రహ్మాండంగా ఈ వ్యాపారం చేసుకొంటున్నారు. చంద్రబాబునగర్, ఆటోనగర్ ప్రాంతాలలో ఈ పట్టాలు ముందు వెలుగు చూశాయి. తహశీల్దార్ పెంచలకిషోర్ దీనిపై చక్కని విచారణ చేశారు. కానీ రాజకీయ ఒత్తిడులకు తలవంచి విచారణ నివేదికను బదలీ అయిపోతూ ఎక్కడో పడేశారు. నెల్లూరుకు కొత్త తహశీల్దార్‌గా బాధ్యతలు తీసుకొన్న అధికారికి నెల్లూరు నగర పొలిమేర్లు, ప్రాంతాలు ఎప్పటికి తెలుస్తాయి? నకిలీ పట్టాలను ఆయన ఏంచేస్తాడో చూడాలి. నగరంలో స్థలాలు కొనేవారు ఒకటికి ఐదారుసార్లు పత్రాలను నిపుణుల చేత పరిశీలించుకోవడం ఉత్తమం.





ఏ దేశ మేగినా ఎంతెత్తు కెదిగినా
జన్మభూమిని, 'జమీన్‌రైతు'ను
మరవక పోవడం
నెల్లూరీయుల సాంప్రదాయం

**పాఠకులకు ప్రత్యేక కానుక**

ఎనభైఏళ్లుగా 'జమీన్‌రైతు'ను తమ అభిమాన పత్రికగా ఆదరిస్తున్న పాఠకులకు ఈ కొత్త సంవత్సరంలో ప్రత్యేక కానుకగా "సెల్లో" హాట్ పాట్ అందిస్తున్నాము.

1-12-2008 నుండి 31-3-2009 మధ్య కాలంలో చందా చెల్లించిన వారందరికీ ఈ కానుక అందుతుంది!

సంవత్సర చందా రూ.200/-  జీవిత చందా రూ.1000/-

చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు స్కీమ్ కాలపరిమితి ముగిసేలోగా మా కార్యాలయానికి వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

జమీన్‌రైతు

వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001. ఫోన్: 0861-2327354

సాహసోపేత వార్తా చిత్రిక - జమీన్‌రైతు వారపత్రిక

# అలుపెరగని రచయిత్రి సీతాదేవి!

**7 పదుల వయస్సులోనూ గోవిందరాజుల సీతాదేవి అత్యద్భుతంగా కథలు, నవలలు, వ్రాస్తూనేవున్నారు. టివిలో ప్రసారమవుతున్న అనురాగధార సీరియల్‌కు ఉత్తమ కథారచయిత్రిగా ఇటీవల నంది అవార్డును అందుకొన్న ఆమె కొంతకాలంగా నెల్లూరులో వుంటున్నారు.**

గోవిందరాజుల సీతాదేవి. ఈ పేరు విననివారు, తెలియని పాఠకులు వుండరంటే అతిశయోక్తికాదు. సాధారణ కుటుంబంలో పుట్టిన ఆమె తన చుట్టూ వున్న సమాజాన్ని, ప్రపంచాన్ని అవగాహన చేసుకొని అందరికీ అర్థమయ్యేలా సులభంగా, సరళంగా కథలు, నవలలు రాయడంలో దిట్ట.



కొన్ని సంవత్సరాల క్రిందట ఆమె వ్రాసిన కథలు విపుల, చతురలలో ధారావాహికలుగా, ఈనాడు దినపత్రికలోను వచ్చాయంటే సీతాదేవి కలం యొక్క పదును చదివించేలా, ఆకళింపు చేసుకొనేలా వుందని ప్రపంచానికి తెలియజెప్పింది. ఎన్నో పుస్తకాలు వ్రాసినా అవన్నీ తనకు చిన్ననాడు విపరీతంగా చదివిన పుస్తకాల వలన కలిగిన జ్ఞానమేనని వినమ్రంగా చెప్తున్నది సీతాదేవి. 24 నవలలు, 400లకు పైగా కథలు, 9 కథాసంపుటాలు రచించిన ఆమె వయస్సు మీద పడుతున్నా తన కలానికి పదును తగ్గలేదని నిరూపిస్తున్నది. బుల్లితెరలో ప్రసారమైన అనురాగధార అనే సీరియల్‌కు ఉత్తమ కథారచయిత్రిగా నంది అవార్డుకు ఎంపికై ప్రభుత్వం నుంచి నందిని అందుకొన్నది. 75 సంవత్సరాల వయసులోను చక్కని రచనలు, సమాజాన్ని ఆలోచింపజేసే అనుబంధాలు, కుటుంబ బాంధ్యవ్యాలను చాటిచెప్పే ఆమె రచనలు ఎంతో పేరుగడించాయి. ఆమె నవలలు కొన్ని సినిమాలుగాను రూపుదిద్దుకొన్నాయి. ఈ ప్రఖ్యాత రచయిత్రి పలు అంశాలను తనదైన శైలిలో నెల్లూరులోని తన కుమార్తె ఇంట 'జమీన్‌రైతు' ప్రతినిధికి వెల్లడించారు.

శరత్ సాహిత్యం, బంకించంద్ర చటర్జీ పుస్తకాలు చిన్ననాడు మా నాన్న గారు నా చేత చదివించేవారు. కృష్ణా జిల్లా ఖాజా గ్రామం మా సొంతవూరు. మా ఇంటి ప్రక్కనే ఒక లైబ్రరీ వుండేది. అక్కడ దొరికే పుస్తకాలు, నాన్న తెచ్చిచ్చే పుస్తకాలు చదవడం వల్లనే నాకు

తొరవ 14వ పేజీలో

షుగర్ వ్యాధిగ్రస్తుల్లో కంటి జబ్బులు రాకుండా చేస్తున్న...

# నెల్లూరు మాడరన్ ఐ హాస్పిటల్!

**నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం, కడప జిల్లాలలో వరల్డ్ డయాబెటిక్ సంస్థ, పి.ఓ.రామ్ చారిటబుల్ ట్రస్టుతో కలిసి సేవలు.**

సర్వేంద్రియానాం నయనం ప్రధానం. కనులు లేకపోతే జీవితం అంధకారం అవుతుంది. అంతటి ప్రాధాన్యం గల నేత్రాలను సంరక్షించుకోవడం అందరి బాధ్యత. కాలుష్యం, ఇతరత్రా వాతావరణ పరిస్థితులు, రోగులకు భిన్నమైనది షుగర్ వ్యాధిగ్రస్తుల ఆరోగ్యం. డయాబెటిస్‌ను అదుపులో వుంచుకోని పక్షంలో పలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. వీటిలో ప్రధానమైనది. కంటికి వచ్చే వ్యాధులు. ఒక్కోసారి తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే ఫౌండేషన్, పిఓ రామ్ చారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో డయాబెటిస్ వలన వచ్చే అంధత్వాన్ని నివారించేందుకు నడుంబిగించింది.

2007 సంవత్సరం జులైలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మాడ



మాడరన్ ఆస్పత్రిలో జరిగిన డయాబెటిక్ రెటినోపతి సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ భారతి. ప్రక్కన డాక్టర్ ఉల్లిక్ ఉజల్లా నెల్సన్.

పోషకాహారలోపం వలన పలు కంటి సమస్యలు తలెత్తుతుంటాయి. వాటిని పరిష్కరించేందుకు, కంటిని జాగ్రత్తగా రక్షించేందుకు పలువురు వైద్యులు తమ వైద్య సేవలు అందిస్తున్నారు. సాధారణ అంధత్వం వచ్చే ప్రమాదం వుంది. దీనిని నివారించేందుకు ప్రజల్లో అవగాహన కల్గించేందుకు కృషిచేస్తున్నది నగరంలోని మాడరన్ ఐ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్. వరల్డ్ డయాబెటిస్ రన్ ఐ హాస్పిటల్ నాలుగు జిల్లాల్లోని ప్రజలకు షుగర్‌వ్యాధి వలన వచ్చే కంటి వ్యాధులు, తగిన జాగ్రత్తలు తీసుకోకపోయినా, వైద్య చికిత్సలు అందక

తొరవ 14వ పేజీలో




# సర్వేలను నమ్మితే గోవిందా!

## 2004 ఎన్నికల్లో సిఎన్ఎన్ సర్వే నిజమవ్వలేదు

రాష్ట్రంలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రానున్నాదని సిఎన్ఎన్‌ఐబిఎన్ సర్వే ప్రకటించడం రాజకీయ వర్గాలలో విస్తృతస్థాయి చర్చకు దారి తీస్తున్నది. కాంగ్రెస్ పట్ల 45 శాతం మంది ప్రజలు సానుకూలంగా వున్నారని; టిడిపి 30 శాతం వద్ద ఆగిపోయిందని; ప్రజారాజ్యం 10 శాతానికి మించి పెరగలేక పోయిందని తేల్చి చెప్పింది ఈ టివి ఛానల్ సర్వే. ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి 75 శాతం మంది ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని కూడా ప్రకటించింది.

అయితే ఈ సర్వే ఫలితాల పట్ల కాంగ్రెస్‌వాదులలోనే పూర్తిస్థాయి నమ్మకం కల్గడం లేదు. అందుకు కారణం 2004 ఎన్నికలలో వారు వేసిన అంచనాలన్నీ బోల్తా కొట్టడం. ఆ ఎన్నికలలో దేశంలో బిజెపి నేతృత్వంలో మరొకసారి ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏర్పరుస్తుందని ప్రకటించారు. రాష్ట్రంలో కూడా చంద్రబాబు ఆదరణ తగ్గలేదని చెప్పారు. కానీ ఎన్నికల ఫలితాలు అందుకు విరుద్ధంగా వచ్చాయి.

మరొకప్రక్క ఈ సర్వే జరిపిన సమయం, అందుకు ఎంచుకొన్న అభిప్రాయాల సేకరణ సంఖ్య కూడా దాని విశ్వసనీయతను క్షీణింపచేస్తున్నది. వారు ఈ సర్వే చేసే సమయానికి రాష్ట్రంలో మహాకూటమి ఏర్పాటు జరగలేదు. ప్రజారాజ్యం అధినేత చిరంజీవి రాష్ట్రంలో సగం ప్రాంతాలు తిరగనూ లేదు. అంతకంటే పెద్ద పొరపాటు టిఆర్ఎస్‌ను అసలు పరిగణనలోకి తీసుకోకపోవడం. తెలంగాణా రాష్ట్రం కావాలని తెలంగాణా ప్రాంతవాసులు 70 శాతం వరకు కోరుకొంటున్నారని ఒకప్రక్క చెప్తూనే, టిఆర్ఎస్ లేకుండా తెలంగాణా ప్రాంతంలో సర్వే చేశారు వీరు. టిడిపి, టిఆర్ఎస్, సిపిఎం, సిపిఐ కల్సి పోటీ చేస్తే వచ్చే మార్పులను పట్టించుకోలేదు. మరొకప్రక్క రాష్ట్రం మొత్తం మీద కేవలం 2000 మందిని మాత్రమే ప్రశ్నలడిగారట. 8 కోట్ల జనాభా, ఐదున్నర కోట్ల ఓటర్లు కల్గిన రాష్ట్రంలో 2000 మందికి పరిమితమైన అభిప్రాయ సేకరణ నిజస్థితిని వ్యక్తం చేస్తుందని భావించడం తెలివి తక్కువ అవుతుంది.

దీన్నిచూసి ముఖ్యమంత్రి శిబిరమే ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వానికి 45 శాతం మంది సానుకూలంగా వున్నారన్నది కొంత వరకు అర్థం చేసుకొన్నా, వైఎస్ ముఖ్యమంత్రిత్వం పట్ల 75 శాతం మంది అభిలాష వ్యక్తం చేసారనడం వాస్తవ దూరమని ముఖ్యమంత్రి ఆంతరంగికులే వ్యాఖ్యానిస్తున్నారు. ప్రతిపక్షాలు దీన్ని అసలు పట్టించుకోవడం లేదు.

కొరవ 14వ పేజీలో






స్వర్గీయ వేమిరెడ్డి శివకోటారెడ్డి గారు

నిర్యాణం: 06-03-2001

# 8వ వర్ధంతి

పూజ్యులు

స్వర్గీయ వేమిరెడ్డి శివకోటారెడ్డి గారు

స్వర్గస్తులై 06.03.2009 నాటికి
ఎనిమిది సంవత్సరాలు నిండుతున్న సందర్భంగా
వారి ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య : వేమిరెడ్డి శ్యామలమ్మ

కుమారుడు : వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి
కాంట్రాక్టర్
రామ్మూర్తినగర్, నెల్లూరు

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.